# నగర పాలక సంస్థ, గుంటూరు

## పత్రికా ప్రకటన

తేది: 8-4-2025

గుంటూరు నగరంలో నూతన రోడ్లు డ్రైన్ల నిర్మాణం అనంతరం డ్రైన్ టు డ్రైన్ నిర్మాణం చేపట్టాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో థర్డ్ పార్టీ క్వాలిటి కంట్రోల్ విఆర్ సిద్ధార్ధ ఇంజినీరింగ్ కాలేజీ బృందం నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో తీసుకోవాల్సిన అంశాలపై ఇంజినీరింగ్ అధికారులకు అవగాహన కల్గించారు.

ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ నగరంలో జరిగే అభివృద్ధి పనుల్లో తప్పనిసరిగా నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, లోపాలను ఎప్పటికప్పుడు విఆర్ సిద్ధార్ధ ఇంజినీరింగ్ కాలేజి థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది గుర్తించి నిర్మొహమాటంగా నివేదిక ఇవ్వాలన్నారు. బిల్లుల చెల్లింపుకు ముందే ప్రతి పనిని నేరుగా పరిశీలిస్తామని తెలిపారు. టెండర్ పొందిన పనులు నిర్దేశిత అంచనాల మేరకు క్షేత్ర స్థాయిలో జరగాలని, క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ ఆ దిశగా కూడా పరిశీలించాలన్నారు. అలాగే నగరంలో అనేక ప్రాంతాల్లో మెయిన్ లైన్లపై ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఉన్నాయని తమ దృష్టికి వచ్చాయని, దీని వలన ఆయా గృహాలకు 24 గంటలు నీరు సరఫరా జరుగుతుందన్నారు. ఏఈలు సచివాలయాల వారీగా ట్యాప్ లను సమగ్ర సర్వే చేసి, అనధికార ట్యాప్ లు, మెయిన్ లైన్ పై ఉన్న ట్యాప్ లను, బిల్లులు చెల్లించని, గృహ అవసరాలకు తీసుకున్న ట్యాప్ ని కమర్షియల్ గా వినియోగించడం వంటి ట్యాప్ లను ఈ నెల 25వ తేదీలోపు తొలగించాలన్నారు. 25 తర్వాత నేరుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామని, ఎక్కడైనా అటువంటి వాటిని గుర్తిస్తే సంబందిత ఎమినిటి కార్యదర్శి, ఏఈపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సరఫరా సమయంలో శ్యాంపిల్స్ తీసుకోవడంలేదని, ఇక నుండి ప్రతి రోజు సచివాలయాల వారీగా తీసిన శ్యాంపిల్స్ రిపోర్ట్ తమకు అందించాలని ఎస్ఈని ఆదేశించారు. అలాగే హౌసింగ్ విధుల్లో ఉన్న కార్యదర్శుల డెప్యుటేషన్ రద్దు చేసి, వారికి ఇంజినీరింగ్ విధులు కేటాయించాలని ఆదేశించారు.

సమావేశంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, విఆర్ సిద్ధార్ధ ఇంజినీరింగ్ కాలేజి థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ నుండి మల్లికార్జునరావు, పాండురంగారావు, ఏఈలు, డిఈఈలు పాల్గొన్నారు.